# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 28 మార్చి, 2026 | పేజీలు :06


## భద్రకాళీ ఆలయంలో ఎమ్మెల్యే లక్ష పుష్పార్చన



వివరాలు మెయిన్‌లో...

## సంగారెడ్డి వరకు మెట్రో రైలు విస్తరణకు డిమాండ్



స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి** :రాష్ట్ర అసెంబ్లిలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ కీలక అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రో రైలును పొడిగిస్తామని ముఖ్యమంత్రి గతంలో చేసిన ప్రకటనను గుర్తు చేస్తూ పెరుగుతున్న జనాబా అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రం వరకు మెట్రో సేవలను విస్తరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఉండటంతో నారాయణఖేడ్, జహీరాబాద్ ,అందోల్ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ఇక్కడ నివసిస్తూ హైదరాబాద్‌కు రోజువారీ రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో వారు. తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మెట్రో రైలు విస్తరణ చేపడితే ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అదే విధంగా మదీనా గూడ నుంచి సంగారెడ్డి చౌరస్తా వరకు జరుగుతున్న రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయని అసెంబ్లీలో ప్రస్తావించారు. 2026 నాటికి పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టు ఆలస్యమవుతుండటంతో ప్రయాణికులు ట్రాపిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పనులను పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# వైభవంగా రాములోరి పెళ్లి

### మారుమోగిన రామనామ స్మరణం ✻ పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర,జిఎం రాజేశ్వర్ రెడ్డి




**ప్రజాపక్షం / భూపాలపల్లి** :వైభవంగా జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి ని పురస్కరించుకొని రామాలయాల్లో వైభవంగా రాములోరి పెళ్లి ఘనంగా జరిగింది.భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు 12 మండలాల్లో భూపాలపల్లి, రేగొండ,చిట్యాల,మొగుళ్లపల్లి,టేగుళ్లపల్లి కొత్తపల్లి గోరి,కాటరం,మల్హర్‌రావు, మహాముత్తారం, మహదేవ్‌పూర్,పలిమెల,కాళేశ్వరం ని ఆలయాల్లో శ్రీసీతారాముల కళ్యాణం వేదపండితుల మత్రోత్సవాల నడుమ అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ రామాలయంలో జరిగిన కళ్యాణంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సింగరేణి జిఎం సునిత రాజేశ్వర్ రెడ్డి రాముల వారికి ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐఖ్యత,సాంప్రదాయ విలువలను పెంపొందించడం లో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ని రేగొండ మండలం చెన్నాపురం,రావులపల్లి,పెద్దంపల్లి రామాలయంలో ఎమ్మెల్యే సత్యనారాయణరావు పద్మ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జిఎం మాట్లాడుతూ.. ఆ'రాముల వారి ఆశిస్సులు కార్మికులుప్రజలపై ఎల్లవేళల ఉండాలని ఆకాంక్షించారు. రామెలోరి కళ్యాణం లో ఇజ్రాలు పెళ్లి చేసుకోవడం ఆకర్శనాయంగా మారింది.ప్రతి ఏటా వేముల వాడకు వెళ్లి పెళ్లి చేసుకునేవారు కాని ఈ సారి ఇజ్రాల పెళ్లి చేసుకోవడం ప్రత్యేకత సంతరించుకున్నది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,ఎస్ఓటు జిఎంలు కవింద్ర,ఎ రవి కుమార్,ఎం ఎర్రన్న,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పరకాల :** శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం పరకాల పట్టణంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయం, శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో, నడికూడా మండలం వరి కోల్ గ్రామం యందు వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో పరకాల నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ప్రైవేట్ హాస్టల్ భోజనంలో బల్లి!



వివరాలు మెయిన్‌లో ...

## మంత్రి పొన్నంకు ఆహ్వాన పత్రికను అందజేసిన బెజ్జంకి ఆలయ కమిటీ సభ్యులు

**ప్రజాపక్షం/బెజ్జంకి:**రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బెజ్జంకి శ్రీ లక్ష్మి నృసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం హుస్నాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా మండల కేంద్రంలో ప్రతి యేటా అంగరంగ వైభవంగ జరిగే శ్రీ లక్ష్మి నృసింహస్వామి (జాతర) బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి స్వామివారి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరు కలిసి బ్రహోత్సవాలను విజయవంతం చేయాలని సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ జెల్ల ప్రభాకర్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,గుబిరే చంద్రం,బొనగం రమేష్,ఐలేని మహేందర్ రెడ్డి,పుర్మ నారాయణ రెడ్డి,దోనే వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి చిన్నారుల సహాయం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో చిన్నారులు చూపిన మానవత్వం అందరినీ కదిలించింది. గ్రామానికి చెందిన పార్నందుల ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది .మృతుడి కుమారుడు చెర్రీ గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. తన స్నేహితుని తండ్రి మరణించిన విషయం తెలిసిన తన తోటి స్నేహితులు చరణ్, తనీష్, విగ్నేష్, నిశాంత్, జగదీష్, ఎండి తౌఫిక్, ఆకర్షిత్, వర్షిత్, గ్రీష్మ, లక్ష్మి, సాహితీ, ఐశ్వర్య, అద్విక, ధన్వి, శ్రీ, సహస్ర, ప్రణవి, వర్షిక, లక్ష్మీ సాయి తదితరులు తమ వద్ద ఉన్న డబ్బును పోగుచేసి 50 కేజీల బియ్యాన్ని కొనుగోలు చేసి చెర్రీ కుటుంబానికి అందించారు.చిన్నారుల ఈ సహాయం గ్రామంలో అందరి హృదయాలను హత్తుకుంది. ఇంత చిన్న వయసులోనే సానుభూతి, మానవత్వాన్ని చూపిన ఈ విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు ప్రశంసిస్తున్నారు. వారి ఈ చర్య ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## సీతారాముల కల్యాణానికి హాజరైన డిసిపి



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీపీ రాజ మహేంద్ర నాయక్ హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి గంగు సామమూర్తి శర్మ డీసీపీకి తీర్థ ప్రసాదాలు అందించి ప్రత్యేక ఆశీర్వాదం అందించారు. ఈ పూజా కార్యక్రమంలో వాణి, లక్ష్మి, రాజేశ్వరి, నర్సమ్మ, కిరణ్, దీక్షిత, ఈశాన్విత, చారి, అరుణ్, సంతోష్, శ్రీకాంత్, విగ్నేష్, పాల్గొన్నారు.

## రాములోరి కళ్యణానికి పుస్తేమెట్టెలు అందజేత

**ప్రజాపక్షం/మరిపెడ:**మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్ళా ఊకల్ గ్రామంలో శ్రీరామనవమి ని పురస్కరించుకోని ఆంజనేయ స్వామి దేవలయంలో శుక్రవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వాహించిన సీతారాముల కళ్యాణానికి మరిపెడ పట్టణా కేంద్రనికి చెందిన తాండురి రమేష్,నరస్వతి దంపతులు తాళిబోట్టు,పుస్తేమెట్టెలు,వెండి భాషికాలు విరళంగా సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని శాలువాతో ఘనంగా సన్మనించారు.ప్రతి సంవత్సరం రమేష్ సరస్వతి దంపతులు రాములోరి కళ్యణానికి పుస్తేమెట్టెలు సమర్పించడం సంతోషంగా ఉందని,వారి భక్తి పలువురికి ఆదర్శంగా ఉండాలనీ అన్నారు.కాంగ్రెస్ నాయకులు,గ్రామ సర్పంచ్ తప్పేట్ల శ్రీను,ఉప సర్పంచ్ బోర మల్లయ్య,వార్డు మెంబర్లు, గ్రామస్తులు,భారీ ఎత్తున పాలొన్నారు.

## కాంగ్రెస్ నుండి తిరిగి బిఆర్ఎస్‌లో చేరిన కౌన్సిలర్



**ప్రజాపక్షం/రామాయంపేట:**రామాయంపేట మున్సిపాలిటీ రెండో వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్‌కుమార్ గురువారం కాంగ్రెస్‌లో చేరి తిరిగి శుక్రవారం బిఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డిల సమక్షంలో తిరిగి బిఆర్ఎస్ గూటికి చేరిన ప్రవీణ్‌కుమార్‌కు పార్టీ కండువా కప్పి అహ్వానించారు. ఈసందర్భంగా పార్టీ మారిన కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి నిదుల కోసం వెళ్లే పార్టీ కండువా కప్పారని అన్నారు. ఉద్యమ సమయం నుండి తాను బిఆర్ఎస్ కార్యకర్తగా పనిచేస్తున్నానని ఇప్పుడు కూడా పార్టీలోని ఉంటానని చెప్పారు. అనంతరం పద్మాదేవేందర్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డిలు మాట్లాడుతూ బిఆర్ఎస్ కౌన్సిలర్‌ను అభివృద్ది కావాలంటే పార్టీ మారాలని భయభ్రాంతులకు గురిచేసి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపించారు. రాబోయెది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని వారు దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పల్లె జితెందర్‌గౌడ్, చౌదరి సుప్రభాత్‌రావు, కౌన్సిలర్లు మద్దెల మాదవి రమేష్, చౌదరి చరితతో పాటు నాయకులు ఉమా మహేశ్వర్, దోమకొండ శ్రీనివాస్, అందె కొండల్‌రెడ్డి, హస్నొద్దీన్, మద్దెల రమేష్, అల్లాడి వెంకటితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముడి బాటలో పయనిస్తేనే సమాజానికి శ్రేయస్సు



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** ధర్మం, సత్యం, న్యాయాలకు నిలువుటద్దమైన శ్రీరాముడు చూపిన బాటలో పయనిస్తేనే సమాజంలో శాంతి వర్ధిల్లుతుందని డా. కొత్తపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి అనిత దంపతులు అన్నారు. కాగజ్ నగర్ పట్టణంలోని పలు దేవాలయాల్లో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఎస్ఐ పరిధిలోని అభయ ఆంజనేయ దేవాలయం, శ్రీ త్రినేత్ర శివాలయం, వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం, రైల్వే రామాలయం, మారుతి నగర్ హనుమాన్ ఆలయం, విద్యానగర్ లోని ప్రధాన దేవాలయాల్లో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవాలను వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ పవిత్ర పండుగ ప్రతి ఒక్కరి ఇంట్లో సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కామ్రేడ్ కుంజా రామన్నకు పుష్పాంజలి ఘటించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/తాడ్వాయి:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని మోకాళ్లపల్లి గ్రామంలో కామ్రేడ్ కుంజా రామన్న 22వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయగా కుంజా రామన్న చిత్రపటానికి పూలమాల వేసి తాడ్వాయి మండల కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్, వెంకటాపూర్ మండలాధ్యక్షులు పబ్బోజు సూర్య నారాయణ రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రకోల తిరుపతి, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, సీనియర్ నాయకులు రాజయ్య, ఇంచర్ల ఉప సర్పంచ్ అశోక్, మండల నాయకులు ఆలేటి జైపాల్‌రెడ్డి, తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మే 1 నుండి వారం రోజులు నాంచారమ్మ జాతర

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమికి వైభవంగా నిర్వహించబడే ఎరుకల నాంచారమ్మ జాతర ఈ ఏడాది మే 1న వైభవంగా నిర్వహించనున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ప్రకటించారు. శుక్రవారం మండలంలోని రామానుజాపూర్ పరిధిలో నాంచారమ్మ జాతర నిర్వహించేందుకు ముందస్తుగా ఆలయాన్ని శుద్ధి చేశారు. పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నాంచారమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు మాట్లాడారు. తెలుగుజాతిని ఏకం చేసి పరిపాలించిన కాకతీయుల కాలంలో రామప్ప దేవాలయం తో పాటు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామ సమీపంలోని పంట పొలాల్లో 800 సంవత్సరాల క్రితం ఎరుకల నాంచారమ్మ (పంచకూటాలయం) దేవాలయం నిర్మించబడిందన్నారు. 2018 ఏప్రిల్ 29న మొదటిసారి నాంచారమ్మ జాతరను నిర్వహించామన్నారు. నాలుగు రాష్ట్రాల నుంచి జాతరకు భక్తులు తరలిస్తారని చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా వచ్చే భక్తుల కోసం అధికారుల సహకారంతో అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. నాంచారమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉంటాయని అన్నారు. ఈసారి జాతరకు అధికారులు, ప్రజాప్రతినిధులను అన్ని జిల్లాల నాయకులు ఆహ్వానించాలని కోరారు. జాతర విజయవంతం కోసం అధికారులతో పాటు స్థానికులు సహకరించాలని లోకిని రాజు కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూతాటి శ్రీనివాస్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లకొ౦డ ఎల్లా స్వామి, వరంగల్ నాయకులు పోనీ సదానం దం, స్వామి, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మేడ బం గారయ్య, ములుగు జిల్లా యూత్ నాయకులు సాగర్, ములుగు జిల్లా నాయకులు రాంబాబు, కింసారం రాజు, కేతిరి సారయ్య, పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణోత్సవాలలో పాల్గొన్న ఇనగాల



**ప్రజాపక్షం/పరకాల:** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించి, సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ముందుగా పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారికి తన చేతుల మీదుగా వస్త్రాలను సమర్పించారు.అనంతరం గుడెప్పాడు గ్రామంలోని ప్రాచీన రామాలయం, ఆత్మకూరులోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాల్లో జరిగిన సీతారాముల కళ్యాణానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ లోక కల్యాణం కోసం రాముడు చూపిన ధర్మ మార్గం అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పూజారి విజయ్ అనుమానాస్పద మృతి

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** హనుమకొండ కృష్ణ కాలనీకి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పూజారి విజయ్ కుమార్ మూడు రోజుల క్రితం అదృశ్యమై అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వరంగల్ నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులతో కలిసిమెలిసి ఉన్న ఆయన మంగళవారం నుంచి కనిపించ లేదు. మంగళవారం ఉదయం 10:30 సమయంలో ఆయన సెల్ స్విచ్ ఆఫ్ అయింది. బంధుమిత్రులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతికినా ఆయన ద్విచక్ర వాహనం టీఎస్ 03 ఈయూ 2731 బ్లూ కలర్ గ్లామర్ ,విజయ్ కుమార్ ఆచూకీ లభించలేదు. బుధవారం ఉదయం ఈ విషయంపై కుటుంబ సభ్యులు కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేశారు. ఈ క్రమంలో జర్నలిస్టు విజయ్ కుమార్ శుక్రవారం మొగిలిచర్ల సమీపంలోని కెనాల్‌లో శవమై తేలారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## అభివృద్ధి పనులపై కలెక్టర్‌ను కలిసిన చైర్మన్ ఝాన్సీ రాణి



**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్ మండలంలో డబుల్ బెడ్ రూంలో పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పై ని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కమలాపూర్ మండల కేంద్రంతో పాటు గూడూరు, మర్రిపల్లిగూడెం గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయడానికి సిద్ధం ఉన్న 400 డబుల్ బెడ్ రూమ్ గృహముల సముదాయాల వద్ద పెండింగ్ లో ఉండబడిన శానిటేషన్ ఎలక్ట్రిసిటి పనులు సత్వరమే పూర్తి చేయించాలని కోరారు. అలాగే లబ్ధిదారులకు ఎంపిక చేయవలసిన ఎంక్వైరీ అధికారులు క్షుణ్ణంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేయుటకు గాను అధికారులను ఆదేశించాలని తెలిపామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఏ చిన్న తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ అధికారులను జారీ చేసినట్లు తెలిపారు.

# వాడవాడలా శ్రీరాముల కళ్యాణం



ప్రజాపక్షం/నెక్కొండ:వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీలు, గిరిజన తండాలలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భక్తి భావంతో ఊరూరా వాడవాడలా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. పల్లె నుండి పట్టణం వరకు ఎక్కడ చూసినా జై శ్రీరాం నినాదాలు మార్మోగుతూ, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామాల్లో కాషాయ జెండాలు రెపరెపలాడుతూ పూలత అలంకరించిన వీధులు పండగ శోభను తెచ్చాయి. మహిళలు మంగళహారతులతో గుంపులు గుంపులుగా ఆలయాలకు చేరుకొని స్వామివారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయం, భక్తాంజనేయ ఆలయాల్లో చైర్మన్లు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, బెజ్జంకీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. పలు గ్రామాలలో రామాలయ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరాముల కళ్యాణం భక్తులను ఆకట్టుకుంది. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే. మండలంలో గత 30...40 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఓ విశిష్ట ఆచారం మరో ఎత్తుగా నిలిచింది. గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కీర్తిశేషులు గన్ను జనార్ధన్, భాగ్యలక్ష్మి కుటుంబం ప్రతియేటా వారి ఇంటి వైభవంగా నిర్వహించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. కళ్యాణం అనంతరం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. జనార్ధన్, భాగ్యలక్ష్మి మరణాంతరం కూడా ఆయన కుమారులు గన్ను సత్యం, గన్ను రాము, గన్ను కృష్ణ, గన్ను వైకుంఠం, గన్ను రాజారాం, తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ పుణ్యకార్యాన్ని మరింత భక్తి శ్రద్ధలతో నేటికి కొనసాగిస్తున్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామంలోని అన్ని రాజకీయ పక్షాల నాయకులు పత్రిక ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, యువజన సంఘాల సభ్యులు తప్పనిసరిగా హాజరుకావడం విశేషం. భక్తి ఐక్యత సంప్రదాయాల సమ్మేళనంగా నిలిచిన ఈ వేడుకలు గ్రామీణ సంస్కృతికి ప్రతిబింబంగా నిలుస్తాయన్నారు. భక్తి ఉంటే భగవంతుడు మన మధ్యనే ఉంటాడని భావనను ప్రతి ఇంటికి చాటి చెప్పేలా నెక్కొండ మండలంలోని అన్ని గ్రామాల్లో అద్భుతంగా సీతారాముల కళ్యాణాలు అలరించాయి. అలాగే మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, టిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, భక్తాంజనేయ ఆలయంలో చైర్మన్ వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండలంలోని ప్రసిద్ధి చెందిన బొల్లికొండ గుట్టపై జరిగే సీతారాముల కళ్యాణానికి నర్సంపేట మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు ఘటిక అజయ్‌కుమార్, జాటోత్ రమేష్ నాయక్, సీనియర్ న్యాయవాది రమేష్ యాదవ్, తదితరులు, ఆయా పార్టీల నేతలు భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభంగా శ్రీసీతారాముల కల్యాణ వేడుకలు

ప్రజాపక్షం/నర్సంపేట : అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలను నర్సంపేట డివిజన్‌లో అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పదేవాలయం, శ్రీవేణుగోపాల వెంకటేశ్వరస్వామి ఆలయం, శివాలయం, రామాలయం, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కల్యాణ మండపంలో, అనంతరం పలు గ్రామాల్లో హనుమాన్‌దేవాలయాలలో సీతారాముల కల్యాణ వేడుకలను కనువిందుగా జరిగాయి. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలో శ్రీసీతారాముల కల్యాణ వేడుకలలో భాగంగా గ్రామానికి చెందిన ముస్లీం సోదరుడు రఫీ హనుమాన్ విగ్రహాన్ని ఇంటికి తీసుకోని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పువాయిద్యాల నడుమ రఫీ ఇంటి వద్ద నుండి హనుమాన్‌గుడిలో జరిగే వివాహ వేడుకలను హనుమాన్ విగ్రహానికి తీసుకెళ్లి పూజల్లో కూర్చోవడం అందరిని ఆకర్షించింది.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



ప్రజాపక్షం/నర్సంపేట: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సంపేట పట్టణ పరిధిలోని కోర్టు పక్కన శ్రీకనకదుర్గా మాత దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలను శుక్రవారం కన్నుపండుగగా నిర్వహించారు. ఈవేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి, స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రాముడి అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. సీతారాముల కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు.

## చుక్కా సత్తయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం వాయిదా

ప్రజాపక్షం/జనగామ: ఈనెల 29న ఒగ్గు కళా సామ్రాట్, కేంద్ర సంగీత నాటక అకడమీ జాతీయ పురస్కార గ్రహిత డా. చుక్కా సత్తయ్య 91వ జయంతి సందర్భంగా నిర్వహించాల్సిన విగ్రహావిష్కరణ వాయిదా వేయడం జరిగిందని కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ కురుమ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్క సత్తయ్య పెద్ద కుమారుడు ఆకస్మికంగా మృతిచెందడంతో బీసీ సంఘాల నేతలు, కురుమ సంఘం నేతలు కలిసి వాయిదా వేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. తదుపరి కార్యక్రమం ఎప్పుడు నిర్వహిస్తామనేది త్వరలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తామన్నారు.

## కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం

ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండల ప్రజలకు వైద్యారోగ్యశాఖ ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. నేడు 28వ తేదీన నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పురుషుల కోసం కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిభిరం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శిభిరంలో పాల్గొనాలనుకునే వారు పురుషులు ఉదయం 10గంటలలోపు మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల నెక్కొండకు హాజరు కావాలని సూచించారు. ఆపరేషన్ చేయించుకునే వారు తమ ఆధార్ కార్ట్స్, బ్యాంక్ ఖాతా, పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కుటుంబ సంక్షేమం, జనాభా నియంత్రణలో భాగంగా ప్రభుత్వం ఈ శిభిరాన్ని నిర్వహిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యాధికారులు కోరారు. శస్త్ర చికిత్స సురక్షితంగా, తక్కువ సమయంలో పూర్తయ్యే విధంగా నిపుణుల పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ శిభిరానికి ఎక్కువ మంది పురుషులు హాజరై కుటుంబ నియంత్రణలో భాగస్వాములు కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మాదేవపూర్‌లో ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు

### తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్



ప్రజాపక్షం/మహాదేవపూర్;మహాదేవపూర్ కేంద్రంగా ఎస్ఎంఎస్ గిరిజన ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జయశంకర్ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సూదుల శంకర్,పోలం రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.శుక్రవారం మండలకేంద్రంలోని ఎస్టీ కాలనీలో ఆదివాసీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాదేవపూర్ కేంద్రంగా ఇంటర్,డిగ్రీ కళాశాల ఉన్కప్పటికీ హాస్టల్ వసతి లేకపోవడంతో ఆదివాసీ విద్యార్థులు అనేక ఇబ్బందుల పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.హాస్టల్ వసతి కల్పించడంతో నిరుపేద విద్యార్థులకు ఆర్థిక భారంన్ని తగ్గి మౌళిక సౌకర్యాలు ఏర్పడతాయని అన్నారు.ఈ విషయంపై స్పంగించి వేంటనే పరిశ్కరించాలని డిమాండ్ చేసారు.లేదంటే విద్యార్థుల తల్లి దండ్రులతో కలిసి ఆందోళనలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టివి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మేకల రాజు,పెద్ది శేఖర్,కాల్నేని శేఖర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## కిక్కిరిసిన దేవాలయాలు



ఉమామహేశ్వరాలయంలో శ్రీరామనవమి వేడుకలు...

ప్రజాపక్షం/జనగామ: శ్రీరామనవమి కన్నుల పండుగగా జరిగింది. పలు దేవాలయాలు కిక్కిరిసి పోయాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరాముని పెళ్లిని తిలకించారు. పాలకుర్తిలోని సోమేశ్వరాలయం, లింగాలఘనపురంలోని జీడికల్, చిలుకూరులోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయాలతో పాటు జనగామ పట్టణంలోని సంజయ్‌నగర్ పాతపేట బజారు, ఆర్టీసి డిపో, గుండ్లగడ్డ బాలాజీ నగర్ ప్రాంతాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. వేదమంత్రాల మంత్రోచ్చారణల నడుమ వేడుకలు జరిగాయి. జనగామలో జరిగిన శ్రీ రామనవమి వేడుకలలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణితోపాటు అధికారులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. జీడికల్‌లో జరిగిన శ్రీరామనవమి వేడుకలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు పలువురు పాల్గొన్నారు. పలు దేవాలయాల వద్ద ప్రజలు కిక్కిరిసి పోయిన క్రమంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. జనగామ జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.

పట్టణంలోని శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి రంగు సాంబమూర్తి శర్మ దంపతులను వారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో నెక్కొండ గర్వకారణం

ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండల కేంద్రానికి చెందిన యువ క్రీడాభిమాని, పిఈటిగా సేవలందిస్తున్న కొమ్ము రాజేందర్ అంతర్జాతీయ స్థాయిలో బాడ్మింటన్ ఎంపైర్‌గా గుర్తింపు పొందడం మండలానికి గర్వకారణంగా నిలిచింది. స్పెయిన్‌కు చెందిన ప్రపంచ ప్రఖ్యాత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి కరోలినా మారిన్, అలాగే భారత స్టార్ షట్లర్ సానియా మిర్జా వంటి దిగ్గజాలు పాల్గొన్న అంతర్జాతీయ టోర్నమెంట్‌లో దాదాపు 10 పోటీలు ఎంపైర్‌గా వ్యవహరించడం రాజేందర్ ప్రతిభకు నిదర్శనం. మోకాలి గాయాల కారణంగా క్రీడలకు వీడ్కోలు పలికిన కరోలినా మారిన్, కొద్ది నెలల క్రితం రిటైర్‌మెంట్ ప్రకటించిన సైనా నెహ్వాల్ వంటి క్రీడాకారిణుల ఆటను సమీపంగా వీక్షిస్తూ, వారి మ్యాచ్‌లకు న్యాయం చేసే బాధ్యతను నిర్వర్తించడం రాజేందర్‌కు అరుదైన అనుభవంగా నిలిచింది. సాధారణ గ్రామీణ నేపథ్యంలో నుండి ఎదిగిన రాజేందర్, క్రమశిక్షణ, కృషి, క్రీడలపై అభిరుచితో రాష్ట్ర స్థాయి నుండి దేశ స్థాయి వరకు ఎదిగి, ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపై తన ప్రతిభను చాటడం యువతకు ప్రేరణగా నిలుస్తోంది. కష్టపడితే గ్రామం నుండి కూడా ప్రపంచాన్ని చేరుకోవచ్చు అన్న సందేశాన్ని ఆయన తన ప్రయాణంతో స్పష్టంగా తెలిపారు. రాజేందర్ విజయంతో నెక్కొండ పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతుంది. ఆయనను ఆదర్శంగా తీసుకొని మరింత మంది యువకులు క్రీడల్లో రాణించాలని మండల ప్రజలు ఆకాంక్షించారు. తన జన్మభూమికి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన రాజేందర్‌కు స్థానిక ప్రజలు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## పిట్టకాల బోడ్ తండాలో సిసి రోడ్లు పనుల ప్రారంభం




ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండల పిట్టల బోడ్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో సిసి రోడ్డు నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.5లక్షల వ్యయంతో మెయిన్ రోడ్డు నుండి ఇస్లావత్ శంకర్ ఇంటి వరకు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. తండా సర్పంచ్ బాధావత్ సూర్యనాయక్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాదావత్ రాము, బానోత్ వీరన్న(చిన్న), గుగులోతు మామోజీ, బానోతు వీరన్న, వార్డు మెంబర్ ఠాగూర్ నెహ్రూ, మాజీ ఉప సర్పంచ్ బాదవత్ బిచ్చు భూక్య మధు, దుడిమెట్ల రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రావుల రాజు, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూర్య నాయక్ మాట్లాడుతూ తండా ప్రజల కోరిక అయిన సిసి రోడ్డు నిర్మాణం ఇప్పుడు సాకారం అవుతుండడం ఆనందంగా ఉందన్నారు. ఈ పనులకు రూ.5లక్షలు మంజూరు చేసిన ఎంఎల్ఏ మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సహకరించిన టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

# రమణీయం ... కమనీయం.. సీతారాముల కళ్యాణం









**హత్నూర :** హత్నూర మండలం నస్తీపూర్ గ్రామ రామాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కళోణోత్సవానికి ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాములోరి అక్షింతలు వేసి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే ను శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాస్తీపూర్ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభోవోపేతంగా నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు.ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు దేవేందర్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు రాంచంద్రారెడ్డి నాయకులు ,నరసింహరెడ్డి, మధు సర్పంచ్ ప్రమీల సాయిలు ,ఉప సర్పంచ్ మహేందర్ గ్రామ పెద్దలు మాణిక్యరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసింహ రెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి :** సీతారాముల కళ్యాణ మహోత్సవం ,శ్రీరామ నవమి వేడుకలను సంగారెడ్డి లోని రామమందిరంలో టీపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి ఆద్వర్యంలో కన్నుల పండుగలా జరిగింది. ఈ వేడుకల్లో జగ్గారెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు , ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

**రామాయంపేట:** రామాయంపేట మండలంలో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని కోదండ రామాలయంలో స్వామివారి కళ్యాణాన్ని పురోహితులు వేదమంత్రోచ్చరణల మధ్య శాస్త్రీయంగా కళ్యాణం నిర్వహించగా పెద్ద ఎత్తున హాజరైన భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలకు మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదే వేందర్‌రెడ్డితో పాటు మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచులతో పాటు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజేపి నాయకులు హాజరయ్యారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాలు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు.

**రేగోడ్:**మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో రేగోడ్ మక్త వెంకటపురం మర్పల్లిలో శ్రీసీతారాముల కళ్యాణంమహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది.... ఈ కార్యక్రమంలో ఎస్సై పోచయ్య, మాజీ కోఆప్షన్ చోటు మియా వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, రాధాకిష్ గుప్తా, రాచోటి సుభాష్, రామ గౌడ్, చంద్రశేఖర్, కృష్ణ, ప్రభకార్,అంజి బాబు, మల్లికార్జున్, గ్రామ పెద్దలు ప్రజలు అంధిక సంఖ్యలో పాల్గొన్నారు

**బెజ్జంకి:**గ్రామస్తులు అధిక సంఖ్యలో హజరై కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకోని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప సర్పంచ్ దీటి బాల్ నర్సు,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్:** శ్రీరామ నవమిని పురస్కరించుకోని మండలంలో ప్రధాన రామాలయాలలో సీతారాములు కళ్యాణం వైభవంగా శుక్రవారం నిర్వహించారు. భక్తులు స్వామి వారికళ్యాణంవీక్షించేందుకుభక్తులుఅధికసంఖ్యలోపాల్గొన్నారు.

**గజ్వేల్ :** తెలంగాణ జిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న నాచాగిరి శ్రీ లక్ష్మీ నరసింహా క్షేత్రంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జిరిగింది. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు శ్రీనివాస్, కిష్టయ్య, పద్మ వెంకటేష్, జక్కయ్య, గారి శేఖర్ గుప్తా,నాచారం సర్పంచ్ సారిక యాదగిరి పాల్గొన్నారు.

**దుబ్బాక:** దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా దుబ్బాక, మిరుదొడ్డి, దౌల్తాబాద్,తొగుట, రాయపోల్ తదితర మండలాల్లో శ్రీరామ నవమిని పురస్కరించుకొని శుక్రవారం ఆయా ఆలయల్లోసీతారాములకళ్యాణంఘనంగా నిర్వహించా రు.

**హుస్నాబాద్:**హుస్నాబాద్ పట్టణంలో సీతా రాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో మార్కెండేయదేవాలయంలో , దాసహన్‌మాన్ దేవాలయం శివాజినగర్‌లో, వెంకటేశ్వరాలయంలో సీతారాముల కళ్యాణం ఘ నంగా నిర్వహించగా తెలంగాణ బిసి రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడుకుటుంబ సభ్యులు , మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి , వైస్ చైర్మెన్ ,చిత్తారి పద్మరవిందర్ పా ల్గొన్నారు. బొల్లిశెట్టి శివయ్య, మాజీ ము న్సపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ ఐలేని ఆనితరెడ్డి, కౌన్సిలర్లు గాదెపాక రవిందర్, వాలసుప్రజానవీన్, బొజురమ, తోపాటు స్థానిక నాకులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా నిలిచిన సర్పంచ్ బన్సీరాథోడ్

### నివాస పూరిగుడిసె దగ్ధమై నిరాశ్రయులైన కుటుంబం..



**ప్రజాపక్షం/రామాయంపేట:** నివాస పూరిగుడిసెకు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమైన ఘటనలో నిరాశ్రయులైన బాదిత కుటుంబానికి గ్రామ సర్పంచు అండగా నిలిచారు. మండలంలోని జమ్లా తండాకు చెందిన వాంక్డోత్ రజిత దేవిసింగ్‌లు తమ పూరిగుడిసెలో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో నిత్యవసర వస్తువులతో పాటు పూరిగుడిసె మంటల్లో కాలిపోయింది. విషయం తెలుసుకున్న సర్పంచు బన్సీరాథోడ్ శుక్రవారం బాదిత కుటుంబానికి అండగా నిలిచి తన వంతు సహాయంగా ఐదువేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేసి తక్షణ ఉపశమనాన్ని కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో గ్రామస్థులు ఒక్కటిగా నిలబడి సహాయం చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ఈకార్యక్రమంలో దంతెపల్లి సర్పంచు మస్కూరి బాల్‌రాజు, కంలియా నాయక్, పాండు, ముత్యాలిబాయి, బిక్షపతి, రమేష్, మదన్, జగన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## 40వసారి రక్తదానం చేసిన రక్తదాత సంతోష్ రావు

### రక్తదానం చేద్దాం మరొకరి జీవితాన్ని కాపాడుదాం



**ప్రజాపక్షం/రేగోడ్:** మోదక్ జిల్లా రేగోడ్ మండలం లో టీ.లింగంపల్లి గ్రామానికి చెందిన సంతోష్ రావు నాలపైవ సారి రక్తందానం చేశారు నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ సభ్యులు రేగోడ్ మండల లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సామాజిక సేవలో అందిస్తున్నారు మెగా రక్తదానం శిబిరంలో పాల్గొని 40వ సారి రక్తదానం చేయడం జరిగింది అన్నారు నేటి యువత కు సామాజిక సేవలో పాల్గొనాలని అయన్న పిలుపుని ఇచ్చారు మన ప్రాతంలో ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో వున్న వారికి రక్తం కావాలి అంటే నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ కు సంప్రదాస్తే వారికీ మావంతు సహాయం అందజేస్తున్నమని అన్నారు .

## కాంగ్రెస్ నుండి తిరిగి బిఆర్ఎస్‌లో చేరిన కౌన్సిలర్




**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మున్సిపాలిటి రెండో వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్‌కుమార్ గురువారం కాంగ్రెస్‌లో చేరి తిరిగి శుక్రవారం బిఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డిల సమక్షంలో తిరిగి బిఆర్ఎస్ గూటికి చేరిన ప్రవీణ్‌కుమార్‌కు పార్టీ కండువా కప్పి అహ్వానించారు. ఈసందర్భంగా పార్టీ మారిన కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి నిదుల కోసం వెళ్తే పార్టీ కండువా కప్పారని అన్నారు. ఉద్యమ సమయం నుండి తాను బిఆర్ఎస్ కార్యకర్తగా పనిచేస్తున్నానని ఇప్పుడు కూడా పార్టీలోని ఉంటానని చెప్పారు. అనంతరం పద్మాదేవేందర్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ బిఆర్ఎస్ కౌన్సిలర్‌ను అభివృద్ధి కావాలంటే పార్టీ మారాలని భయభ్రాంతులకు గురిచేసి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపించారు. రాబోయెది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని వారు దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పల్లె జితెందర్‌గౌడ్, చౌదరి సుప్రబాత్‌రావు, కౌన్సిలర్లు మద్దెల మాదవి రమేష్, చౌదరి చరితతో పాటు నాయకులు ఉమా మహేశ్వర్, దోమకొండ శ్రీనివాస్, అందె కొండల్‌రెడ్డి, హస్నోద్దీన్, మద్దెల రమేష్, అల్లాడి వెంకటితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమన్నారాయణ మూర్తి దేవాలయం అభివృద్ధికి భారీ విరాళం




### వంశీరెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ.2లక్షలు విరాళం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రఘునాథపల్లి మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామంలో ఉన్న శ్రీమన్నారాయణ మూర్తి దేవాలయం అభివృద్ధికి వంశీరెడ్డి ఫౌండేషన్ తరుపున భారీ విరాళం అందించారు. శుక్రవారం శ్రీరామనవమి వేడుకల సందర్భంగా గ్రామంలోని సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీమన్నారాయణ మూర్తి పురాతన దేవాలయాన్ని వంశీరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కంచరకుంట్ల మురళీధర్‌రెడ్డితో పాటు జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబులు సందర్శించారు. వంశీ రెడ్డి ఫౌండేషన్ తరుపున రూ.2లక్షల విరాళాన్ని దేవాలయ అభివృద్ధి కోసం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగాపురం వేణుమాధవ్, సర్పంచ్ తూడి వెంకటేష్, ఉప సర్పంచ్ నగేష్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐకాలనీలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** ఆదిలాబాద్ పట్టణం సీసీఐకాలనీలోని ఆదిలాబాద్ జిల్లా మొదటి రామాలయంలో శుక్రవారం శ్రీరామన నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు రామేశ్వర్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ చేతుల మీదుగా శ్రీరామునికి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఏఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి, ఆలయ కమిటి అధ్యక్షులు ఎస్ విలాస్ పూజలు చేసి జిల్లా ప్రజలు, కార్యకర్తలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి కార్యదర్శి డి.ప్రకాష్, కోశాదికారి కె. శంకర్, కమిటి సభ్యులు వివి రావు, సిసిఐ ఎప్లాయిస్ యూనిన్ కార్యదర్శి పి రాజన్న, పట్టణ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలం, అచ్చంపేట్ గ్రామంలో గల శ్రీరామాలయంలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని శ్రీరామనవమి పండగ సందర్భంగా శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సంజీవ్ రావ్ పంతులు వారి చేతుల మీదుగా ఈ కళ్యాణోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. ముందుగా శ్రీరాముని జన్మోత్సవాన్ని నిర్వహించి అనంతరం శ్రీరాముని కళ్యాణాన్ని జరిపించారు. అదేవిధంగా మండలంలోని ఒడ్డేపల్లి గ్రామంలో మహ్మాద్‌నగర్ మండలకేంద్రంలో, హసన్‌పల్లి, కొమలంచ గ్రామాల్లో గల శ్రీరాముని ఆలయాల్లో సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## మాజీ కలెక్టర్‌ను సన్మానించిన డీసీసీ అధ్యక్షుడు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** హైదరాబాద్‌లోని తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటి చైర్‌పర్సన్ డా.ఎన్.సత్యనారాయణను కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్ సత్యనారాయణ నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా డీసీసీ చైర్మెన్ మాజీ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. సత్యనారాయణ సేవలు మరువలేనివని, ముఖ్యంగా 2016 నుండి 2020 వరకు కామారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో జిల్లాలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పాలన తదితర అంశాలను గురించి ప్రస్తావించారు. జిల్లాలో రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నందుకు డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ నాయకత్వాన్ని సైతం ప్రస్తావించారు.



# రైతులకు సబ్సిడీపై ఆధునిక యంత్ర పరికరాలు

### ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఎస్ఎంఏఎం (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్) పథకంలో భాగంగా మంజూరైన డ్రోన్ స్ప్రే మెషిన్లను ఆయన రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రైతులు సాగులో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, యంత్రాల వినియోగంపై ఎలాంటి సందేహాలున్నా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 40 శాతం సబ్సిడీపై మంజూరైన ఆధునిక వ్యవసాయ యంత్రాలను సిర్పూర్ నియోజకవర్గంలోని కొత్తపేట, దహేగావ్, గురుడుపేట సొసైటీలకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, ఎఒ రామకృష్ణ, ఎఇఒ రేష్మిత, సొసైటీ సిఇఒలు సతీష్, బక్కయ్య, రాజేష్, డ్రోన్ ప్రతినిధులు, డీలర్లు, రైతు సోదరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి కాలనీలో మరుగుదోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో భక్తుల సౌకర్యార్థం మరుగుదోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు.కాలనీలోని చర్చి వద్ద ప్రార్థనలకు వచ్చే భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,సర్పంచ్ పాల్దె అక్షర అని భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..చర్చిలో ప్రార్థనల సమయంలో భక్తులు,ముఖ్యంగా మహిళలు మరుగుదోడ్లు లేక ఎన్నో ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.భక్తుల విన్నపం మేరకు ప్రాధాన్యత క్రమంలో ఈ నిర్మాణాన్ని చేపడుతున్నామని,పనులను త్వరిగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నడుకుడ సుఖేష్,వార్డు సభ్యులు అనిల్,రథోడ్ రవి,ఈజీఎస్ ఫీల్డ్ ఆఫీసర్ రమణ పాల్గొన్నారు.అలాగే వీడీసీ సభ్యులు కోండ్ర బక్కన్న,గుణవంత్ రావు,బంజ రంజిత్,బొల్ల దయాకర్,నాయకులు దనె రవి,కోడె శ్రీనివాస్,సప్పల రవి,బోజన్న,సాయి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ దండే విఠల్



**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. మహోత్సవం సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిర్పూర్ టీ కాంగ్రెస్ అధ్యక్షుడికి అభినందనలు



**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన మహమ్మద్ అఖిల్‌ను పార్టీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ షకీల్ అభినందించారు. శుక్రవారం తన నివాసంలో స్థానిక నాయకులతో కలిసి అఖిల్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా గెలుపొందిన ముక్రమ్ హుసేన్‌ను కూడా సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోయల్, తులసిరామ్, సలీమ్, అమీన్, ముక్రమ్ హుసేన్, ఇనయత్ పాల్గొన్నారు.

## కొమురవెల్లిలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**ప్రజాపక్షం / రెబ్బన :** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలం కొమురవెల్లిలో శుక్రవారం సీతారాముల కల్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. గ్రామ ప్రజలందరూ కలిసి స్థానిక హనుమాన్ దేవాలయంలో స్వామివారి కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం ఆంజనేయ స్వామి భక్తుల ఆటపాటల మధ్య స్వామివారి శోభాయాత్రను పుర వీధుల్లో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా సీతారాముల కల్యాణ వేడుకలను గ్రామంలో ఎంతో వేడుకగా జరుపుకుంటామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వంగిన విద్యుత్ స్తంభం.. భయాందోళనలో రైతులు



**ప్రజాపక్షం/ తలమడుగు:** తలమడుగు మండలం దేవాపూర్ ఎక్స్ రోడ్డు నుండి దేవాపూర్ వచ్చే మార్గంలోని వ్యవసాయ పొలాల్లో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరరంగా ఒకవైపునకు వంగిపోయాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అకాల వర్షాలు, ఈదురు గాలులు వీచినప్పుడు ఈ స్తంభాలు కూలిపోతే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్తంభాలు వంగిపోయినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రమాదాలు జరిగితే ఎవరిది భాధ్యత అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ప్రమాదాలు జరగకముందే వంగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేయాలని, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## అనారోగ్యంతో మాజీ సర్పంచ్ రేండ్ల లక్ష్మీ మృతి

### నివాళులర్పించిన సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** తాంసి మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ రేండ్ల లక్ష్మీ (45) గురువారం రాత్రి క్యాన్సర్ వ్యాధితో కన్నుమూశారు. శుక్రవారం ఉదయం తాంసిలో జరిగిన ఆమె అంత్యక్రియలకు సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి హాజరై, లక్ష్మీ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ తరపున సర్పంచ్‌గా ఐదేళ్ల పాటు లక్ష్మీ ప్రజలకు విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. చిన్న వయసులోనే ఆమె మరణించడం బాధాకరమని, ఇది సిపిఐ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటల రాములు, ఎస్. అరుణ్‌కుమార్, మండల కార్యదర్శి అర్దంగి రమేష్, సహాయ కార్యదర్శి రాము, అశోక్, మధు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కజ్జర్లలో కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

**ప్రజాపక్షం/తలమడుగు:** మండలంలోని కజ్జర్ల గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో మిన్నంటాయి. శుక్రవారం స్థానిక సీతారామాలయంలో స్వామివారి కళ్యాణోత్సవాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకను వీక్షించేందుకు కజ్జర్లతో పాటు దేవాపూర్, బరంపూర్, ఝరి, ఆర్లి, రుయ్యాడి తదితర గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. వేద పండితులు జోగు రామశాస్త్రి మాట్లాడుతూ 2012లో ఆలయ ప్రతిష్టాపన జరిగినప్పటి నుండి ప్రతి ఏటా కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల కొర్కెలు తీర్చే దైవంగా ఇక్కడ స్వామి వారు ప్రసిద్ధి చెందారని పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్యర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు స్వామి రెడ్డి, కిరణ్‌కుమార్, నరేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీసీతారాముల కల్యాణ ఉత్సవం









**మద్దూరు/ధూల్మిట్ట :** రాములోరి కల్యాణం... అది లోక కల్యాణం. భక్తకోటి పాల్గొని నేత్రానందంగా చూసి తరించిన అద్భుతమైన ఘట్టం. స్వామివారి కల్యాణోత్సవానికి గ్రామం తరుపున పట్టువస్త్రాలు, తలంబ్రారులను ధూల్మిట్టలో సాంబరాజు వనజా, సీతరామరావ్ దంపతులు పాల్గొని సమర్పించారు. జాలపల్లిలో సర్పంచ్ కళ్యాని కమలాకర్, మాజీ జడ్పిటీసీ గిరి కొండల్ దంపతులు, ధూల్మిట్టలో గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

**హనుమకొండ టౌన్ :** హనుమకొండ 57వ డివిజన్ అశోక కాలనీలో ప్రసన్నాంజనేయ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ రామ కళ్యాణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అశోక కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అశోక్ కాలనీ అభివృద్ధి కమిటీ, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాలనీవాసులు మహిళ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**హనుమకొండటౌన్:** హనుమకొండ వడ్డేపల్లిలోని జి.ఎం. ఆర్ బృందావన్ అపార్ట్ మెంట్స్‌లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని పురస్కరించుకొని బృందావన్ లాన్ ప్రాంగణం అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో బృందావన్ అపార్ట్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, కార్యదర్శి స్వర్ణకుమార్, కోశాధికారి నవీన్ కుమార్ లతో పాటు వరుడు శ్రీరాముడి పక్షాన విజయలక్ష్మి కుటుంబ సభ్యులు, వధువు సీతమ్మ తల్లి పక్షాన ఆర్థోపెడిక్ వైద్యులు కంచర్ల సుధీర్, అపార్ట్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, పెద్ద సంఖ్యలో నివాసితులు పాల్గొన్నారు.

**ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండలం గోపాలపూర్ గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని, శ్రీ సీత రామాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కల్యాణం. ఆలయ అర్చకులు డింగిరి అఖిల్, గ్రామ సర్పంచ్ కర్రె లక్ష్మి బిక్షపతి, ఉపసర్పంచ్ మారుపాక సందీప్ సమక్షంలో శుక్రవారం కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ కళ్యాణ మహోత్సవం లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషం వారి కుటుంబాలకు దేవుని చల్లని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆమె అన్నారు.

**వేలేరు :** మండలంలోని గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించగా వేలేరులో శ్రీరుద్రరామేశ్వర స్వామి దేవాలయంలో సర్పంచ్ బిల్ల యాదగిరి,మల్లికుదుర్ల రామాలయంలో సర్పంచ్ జక్కుల మౌనికసంపత్ యాదవ్‌లు శ్రీసీతారాముల కళ్యాణ వేడుకలలో పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో చైర్మన్ పల్లె రవిందర్‌రెడ్డి,అధ్యక్షుడు రంగు మహెందర్,గౌరవ అధ్యక్షుడు రమేష్,బాల్య రామస్వామి,మండల రాజు,చిట్టిమెల్ల కుమారస్వామి,మాజీసర్పంచ్‌లు కాయిత మాధవ రెడ్డి,కారం రాజిరెడ్డి,గోదల రాజిరెడ్డి,టిపిఎస్‌పిఎస్‌సి మాజీకమిటీ సభ్యుడు కారం రవిందర్‌రెడ్డి,కమిటీ సభ్యులు,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

**నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో శ్రీరామ నవమి వేడుకలను ఎంతో వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని ఆలయాల వద్ద వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం చేశారు.పలువురు మాట్లాడుతూ రామరాజ్య స్థాపకుడు,పితృవాక్య పరిపాలకుడు లోక కళ్యాణం కోసం అవతరించిన దైవస్వరూపుడు శ్రీరామచంద్రుడు అవతరించిన రోజు పట్టాభిషిక్తుడైన పవిత్ర పర్వదినం సందర్భంగా సీతారాముల స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

**నర్సంపేట :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సంపేట పట్టణ పరిధిలోని కోర్టు పక్కన శ్రీకనకదుర్గా మాత దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలను శుక్రవారం కన్నుపండుగగా నిర్వహించారు. ఈవేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి, స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు.

**నర్సంపేట :** అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలను నర్సంపేట డివిజన్‌లో అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలో శ్రీసీతారాముల కల్యాణ వేడుకలలో భాగంగా గ్రామానికి చెందిన ముస్లీం సోదరుడు రఫీ హనుమాన్ విగ్రహాన్ని ఇంటికి తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పువాయిద్యాల నడుమ రఫీ ఇంటి వద్ద నుండి హనుమాన్‌గుడిలో జరిగే వివాహ వేడుకలను హనుమాన్ విగ్రహానికి తీసుకెళ్లి పూజల్లో కూర్చోవడం అందరిని ఆకర్షించింది.

**తాడ్వాయి:**శ్రీరామనవమి సందర్భంగా ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని పలు గ్రామాలలోని రామాలయాలు, అంజనేయస్వామి ఆలయాలలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండగగా నిర్వహించారు. తాడ్వాయి మండలంలోని బీరెల్లి గ్రామంలో రామాలయం, కాటాపూర్ రామాలయంలో, తాడ్వాయిలో మండలంలోని పలు గ్రామాల్లోని రామాలయంలో జరిగిన రాములోరి కళ్యాణానికి భక్తులు పెద్దయెత్తున హాజరయ్యారు. రాములోరి కళ్యాణాన్ని తిలకించడానికి ఊరంతా ఆలయాల వద్దకు చేరుకొని కళ్యాణాన్ని భక్తి శ్రద్దలతో తిలకించారు.

**ఖిలా వరంగల్:**వరంగల్ నగరంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా అర్చకులు ఆరుట్ల గోపాలచారి, ప్రదీప్ ఆచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఇరుకుల్ల రమేష్, కొత్త వెంకటకృష్ణ, స్టాండింగ్ కమిటీ చైర్మన్ మాజీ కార్పొరేటర్ తోట నవీన్ కుమార్, బెజుగం రజినీకాంత్, పబ్బ విశ్వప్రసాద్, నీలా రాజన్న, దివ్వెల నాగరాజు, దివ్వెల శ్రీనివాస్, పాలరపు పనేష్, అకినపల్లి సత్యనారాయణ, ధర్మకర్త భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్‌రావు సకుటుంబంగా కల్యాణంలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాసాచార్యులు, అర్చకులు శ్రీధరాచార్యులు, రాజగోపాలాచార్యులు, దేవాలయంలోని సేవా సమితిల సభ్యులు, ఆలయ మహిళా మండలి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణం వీక్షించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న ప్రసాదాన కార్యక్రమంలో 1000 మందికి పైగా పాల్గొన్నారని ఆలయ ఇఒ రత్నాకర్ రెడ్డి తెలిపారు.

**నర్సింహులపేట:**మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు శుక్రవారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు.సాయంత్ర మండల కేంద్రంలోని పురవీధుల్లో రాములోరి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో స్థానిక ఎస్సై మాలోతు సురేష్,సర్పంచ్ పెదమాముల యాకయ్య,ఉప సర్పంచ్ కాస యాకయ్య, అలువాల నవీన్, కడుదుల రామకృష్ణ,గండి సురేష్,మంచినీళ్ల రఘు,అనుమాండ్ల వెంకట్ రెడ్డి,క్రాంతి రెడ్డి,బొల్లం రమేష్,బక్కిరెడ్డి,జగదీశ్వర్,తాడబోయిన వెంకన్న,రవికుమార్,చౌదరపు శ్రీనివాస్,గౌని ఉపేందర్,ఎల్లావుల ఉపేందర్,వీరేష్, నర్సయ్య,రమేష్,రేఖ శ్రీను,యాకయ్య పాల్గొన్నారు.

**మరిపెడ:**శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండల వ్యాప్తంగా అన్ని గ్రామలలో రాములోరి కళ్యణం కనుల పండుగగా కోనసాగింది.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రామలయంలో ముఖ్యా అతిధి ఆలయ శాశ్వత చైర్మన్,మాజీ మంత్రి రామసహాయం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటి నవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కల్యాణానికి నగర ప్రముఖులు జిల్లా నాయకులు యుగేందర్ రెడ్డి,మండల అధ్యాక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి,నుకల అభినవ్ రెడ్డి, మున్సిపాలిటి చైర్మన్ వీసరపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ కాలం సునిత రవిందర్ రెడ్డి,పట్టణ అధ్యాక్షులు తాజుద్దీన్,కుడితి మహేందర్ రెడ్డి,షేక్ ఖలీల్,కౌన్సిలరు మెరుగు రాము,నీలా లచ్చిరాం,అలువాల ఉపేందర్,గందసిరి అంబరీష,షేక్ ఖాదర్,బుచ్చిరెడ్డి,భిక్షపతి,బోర గంగయ్య,బోడ రవి,ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాలొన్నారు.

**కేసముద్రం:**శుక్రవారం శ్రీరామనవమి సంధర్భంగా కేసముద్రం మున్సిపల్ పరిధిలోని కేసముద్రం(వి)లో సీతా రాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. పురోహితులు వెంకటేశ్వర శర్మచే నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో వార్డు కౌన్సిలర్‌లు రావుల వినయ్, కనుకుల సుభద్ర రాం బాబు, వేముల భారతి శ్రీనివాస్ రెడ్డి, మేకల శారదా సురేష్, ఉమరవిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యా రు.

**రఘునాథపల్లి:** శ్రీరామనవమి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని దొడ్డుగుట్ట శ్రీ అయోధ్య రామాలయం వద్ద ఆలయ ధర్మకర్తలైన పాశం నిరంజన్, పాశం దయాకర్, పాశం రాజేంద్రప్రసాద్‌ల ఆద్వర్యంలో శ్రీసీతారాముల కళ్యాణ వేడుకలు జరుగగా స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్ దంపతులు గ్రామ పంచాయితి తరుపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకెళ్లగా ఆలయ ధర్మకర్తలు పూర్ణకుంభంతో ఎదుర్కొని మంగళహారతి ఇచ్చి స్వాగతం పలుకగా, సర్పంచ్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కార్యక్రమంలో శ్రీమహాదేవ స్వామి దేవాలయ కమిటి చైర్మన్ పెద్ద ఉపేందర్, గ్రామ పెద్దలు రాఘవరెడ్డి, నాగేష్, రాములు, నాగన్న, మల్లేష్, ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి, రవిగౌడ్, రవి, సాయిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, పంచాయితి వార్డు సభ్యులు శ్రీనివాస్, స్పందన్, బీజేపి జిల్లా నాయకుడు ప్రభాకర్, టీడీపీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య, నాయకులు నరసింగరావుపాల్గొన్నారు.

**జఫర్‌గడ్:** మండలంలోని అన్ని గ్రామాలలో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా, కనుల పండుగగా నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకుని జఫర్‌గడ్ మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహస్వామి గుట్ట సన్నిధిగా గల సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారామ కల్యాణాన్ని ఆలయ అర్చకుడు శ్రీనివాసచార్యులు, కృష్ణమాచార్యులు, వెంకన్న చార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ కేజీ తండా గ్రామానికి చెందిన లకావత్ రవీందర్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**దేవరుప్పుల:** శ్రీరామనవమి పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాలలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామంలో సర్పంచ్ కోతి స్రవంతి, ప్రవీణ్ ఆద్వర్యంలో వేద మందితుల మంత్రోచ్చరణ మధ్య సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**తరిగొప్పుల:** శ్రీరామనవమిని పురస్కరించుకుని శ్రీసీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం నాడు మండల వ్యాప్తంగా వైభోగంగా జరిపారు. గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూధన్ రెడ్డి, పూజారులు పాల్గొన్నారు.

